వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
ఆదివారం 17 మే 2026

బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

రూ.10 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మారెడ్డి లతా రెడ్డి

పులివెందుల, మే 16 , ప్రభాతవార్త :

బాధితులకు అండగా కుటుంబ ప్రభుత్వం ఉందని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తాం దని పులివెందుల జడ్పిటిసి సభ్యురాలు మారెడ్డి లతా రెడ్డి అన్నారు. పులివెందుల లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో శనివారం నిర్వహించిన కార్య క్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి నియోజకవర్గానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు సుమారు రూ.10 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్వహస్తాలతో అందజేశారు.వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న బాధితులకు ఈ ఆర్థిక సాయం 4వ పేజీలో

నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

ఉచిత వైద్య శిబిరం

రాజంపేట, మే 16 ప్రభాతవార్త

రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆదివారం తిరుపతి మారుతి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరగనుంది. రాజంపేటకు చెందిన మారుతి హాస్పిటల్స్ అధినేత మాలేపాటి మారుతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రధానంగా గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, బిపి, షుగర్, మోకాళ్ళ నొప్పులకు మంచిన వ్యాధులు వ్యాధులకు ఉచితంగా వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారు. అంతేకాకుండా ఈసీజీ, 2డిఏకో, పి ఎఫ్ టి ,బి ఎం డి, ఇతర దృష్టిలో కూడా చూసి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేస్తారు. డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, కొచ్చి ఎయిమ్స్ వైద్య నిపుణులు చిరంజీవి కోన , డాక్టర్ ఎంపీ నరసింహ, డాక్టర్ రామరాజు, డాక్టర్ పవన్, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ తేజరావు, డాక్టర్ దుర్గాప్రసాద్ నాతోపాటు ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ మారుతీ కృష్ణ కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. రాజంపేట ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మారుతి కృష్ణ కోరారు.

ప్రజా చైతన్యంతోనే స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర సాధ్యం



9వ వార్డులో చిరు వ్యాపారులతో జగన్మోహన్ రాజు

ర్యాలీలో పాల్గొన్న జగన్మోహన్ రాజు, పార్టీ నాయకులు, అధికారులు

రాజంపేట, మే 16 ప్రభాతవార్త

ప్రజా చైతన్యంతోనే ఖిస్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర సాధ్యమని, ప్లాస్టిక్ రహిత రాజంపేట లక్ష్యంగా నెరవేయాలి అంటే ప్రజలు భాగస్వాము లు కావాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అ న్నారు. శనివారం రాజంపేట పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత రాజంపేట లక్ష్యంగా నిర్వ హించిన అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం ఉన్నారు. ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ రాజంపేట సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శుభ్రతతోనే ఆరోగ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం పరిశుభ్రతను చేపట్టాలని జగన్ మోహన్ రాజు అన్నారు. ప్లాస్టిక్ రహిత రా జంపేటయే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలంతా చైతన్యవంతులై ప్లాస్టి క్ నివారణకు సహకరించాలని, అలాగే వ్యాపారులు కూడా ప్లాస్టిక్లు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీనారాయణ, మెప్మా ఆఫీసర్ అయ్యవారయ్య, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, కౌన్సిలర్స్ రాజేష్, జూనీ భాష పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు టి.లక్ష్మీనారాయణ, ప్రముఖ డాక్టర్.నవీన్ కుమార్,మాజీ మండల అధ్యక్షులు బాసినేని వెంకటేశ్వ ర్లు నాయుడు, సొసైటీ డైరెక్టర్లు పరశురాం నాయుడు, బండారు రెడ్డి శేఖర్ గౌడ్, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. 9వ వార్డులో చమర్తి ఇంటింటికి తెలుగుదేశం వీధి బాట ప్రజలకు సం క్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముం దుంటుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్రాజు పేర్కొ న్నారు. శనివారం రాజంపేట పట్టణం తొమ్మిదవ వార్డు నందు పర్య టిస్తూ వార్డులోని పలు వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ చమర్తి తెలు గుదేశం వీధి బాట కార్యక్రమాన్ని పార్టీ ముఖ్య నాయకులతో కలిసి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.

అంతకుముందు వార్డులో పర్యటిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను జగన్ మోహన్ రాజు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, మాజీ స్టేట్ డైరెక్టర్ గుల్జార్ భాష, తది తరులు పాల్గొన్నారు.

జలదార-జలహారతి పనులు

వేగవంతం చేయాలి : ఆర్డీఓ

బద్వేల్, మే 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలధర-జలహారతి కార్యక్రమంపై అట్లూరు మండలంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బద్వేల్ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీఓ . చంద్రమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అట్లూరు మండలానికి ఇరిగేషన్ శాఖ ద్వారా 46 అభివృద్ధి పనులు మంజూరై, వాటికి సుమారు రూ.78.11 లక్షలు కేటాయించినట్లు తెలి పారు. మంజూరైన పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి, నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, నీటి సంఘాల అధ్యక్షులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, సాగునీటి సదుపాయాల మెరుగుదల ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నీటి సంఘాల ప్రతినిధులు ఇచ్చే సూచనలు, స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకుని అదనపు ఇరిగేషన్ పనుల మంజూరుకు కూడా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఎంపీడీవో వెంగము ని రెడ్డి, ఇరిగేషన్ ఏఈఈ షేక్ కరీముల్లా, ఏపీఓ జయచంద్రతో పాటు వివిధ గ్రామపంచాయతీల పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

మహోన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలి

- కష్టపడి చదివితే విజయమే ఫలితం
- కార్పొరేట్ విద్యకు ప్రత్యా మ్నాయంగా ప్రభుత్వ పాఠశాలలు
- ప్రతిభను ప్రోత్సహిస్తేనే భవిష్యత్ బలపడుతుంది
- గ్రామీణ విద్యార్థులు శిఖరాలను అధిరోహించాలి
- పట్టుదలతో చదివితే ఏదైనా సాధ్యమే
- భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దంపతులు

పులివెందుల, మే 16, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించిన వి ద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రతి విద్యార్థి మహోన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలి అని కష్టపడి చదివితే విజయమే ఫలితంగా వస్తుంది అని కార్పొరేట్ విద్యకు ప్రత్యా మ్నా యంగా ప్రభుత్వ పాఠశాలలను నిలపాలి అని ప్రతిభను ప్రోత్సహి స్తేనే భవిష్యత్ బలపడుతుందని పట్టుదలతో చదివితే ఏదైనా సాధ్యమే పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి స భ్యులు భూమిరెడ్డి రామగో పాల్ రెడ్డి,సతీమణి ఉమాదేవి లు అన్నా రు. పులివెందుల పట్టణంలోని సత్రం బడిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, ఆయన సతీమణి పి4 కార్యక్రమంలో మార్గదర్శి అయిన శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి వైఎస్సార్ కడప జిల్లా ఆర్జేడీ శ్యాముల్, డీఈవో షంషు ద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందిం చారు.ఈ సందర్భంగా పులివెందుల నియోజకవ ర్గంలోని 54 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన 162 మంది విద్యార్థులను ప్రముఖుల చేతుల మీదుగా సత్కరిం చారు. మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడు తూ, విజయం ఒక్కరోజులో సాధించేది కాదని, నిరంతర కృషి, లక్ష్యసాధన పట్ల నిబద్ధత ఉంటేనే గొప్ప విజయాలు సాధ్యమవుతా యని అన్నారు. విద్యార్థులు తమ విజయానికి కారణమైన తల్లిదం డ్రులు, ఉపాధ్యాయు లను ఎప్పటికీ మరిచిపోవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రతిభకు కొదవలేదని, ఇటీవల ప్రభుత్వ బడుల ఫలితాలు దీనికి నిదర్శనమని చెప్పారు.అనంతరం శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ, ఒకప్పుడు కార్పొరేట్ విద్యాసం స్థల వైపు మొగ్గు చూపిన తల్లిదండ్రులు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల వైపు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. గ్రామీణ విద్యార్థు లు కూడా క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరగలరని పేర్కొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు విద్యార్థులు సమావేశం గురించి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన ప్రోత్సాహక కార్యక్రమాల గురించి అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి దంపతులను ప్రభుత్వ ప్రధానో పాధ్యాయ ఉపాధ్యాయ బృందం శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పరిధిలోని అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు, పీ4 అధికారులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే వ్యాధుల నివారణ

ప్రొద్దుటూరు అర్బన్ మే 16 ప్రభాతవార్త

జాతీయ డెంగ్యూ దినం సందర్భంగా శనివారం పట్టణంలోని టిబి రోడ్డు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం నందు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ మధు కుమార్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే వ్యాధుల నివారణ సాధ్యం అన్నారు. డెంగు నివారణకు ప్రతిఒక్కరు వారిపరిసరాలను పరిశీలించండి శుభ్రంచేయండి మూతపెట్టండి అని పిలుపు నిచ్చారు.ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే అన్ని సచివాలయం ల పరిధిలో పాటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. మ లేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించారు. వారానికి ఒక సారి ఇళ్లలోని తొట్లు, కుండలు, బానలు, కూలర్లు శుభ్రం చేసుకోవాలని చెప్పారు. డెంగ్యూ, మలేరియా జ్వ రాలకు సంబందించిన రక్త పరీక్షలు జిల్లా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా చేస్తారని తెలిపారు. ఫ్రైడే డ్రైడే ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాటించడం వల్ల ఆరోగ్యకరమైన వాతావరణం నెల కొనడంతో మెరుగైన ఆరోగ్యం సమాకూరుతుందని తెలిపారు. అనంతరం పురావీధుల్లో ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సిర్డ్ సొసైటీ ప్రసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డి,సభ్యులు రమణమ్మ, గంగభవాని ఆశా లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

బద్వేల్ అర్బన్, మే 16 (ప్రభాతవార్త):

పురపాలక సంఘం పరిధిలో 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం లో భాగంగా పట్టణంలో విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. "ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్" అనే ముఖ్య ఉద్దేశంతో స్థానిక కూరగాయ ల మార్కెట్ వద్ద నుండి ఈ భారీ ర్యాలీ ప్రారంభమైంది.పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణే ధ్యేయంగా సాగిన ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధి కారి మరియు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఏ. చంద్రమోహన్, మున్సి పల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి, తహసీల్దార్ ఎస్. పీర్ మున్నిలు మాట్లాడుతూ.. పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని పిలు పునిచ్చారు. పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్లాస్టిక్ రహిత బద్వేల్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కో రారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి అందరూ పర్యావరణ పరి రక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ఒక్కసారి మాత్రమే వాడే ప్లాస్టిక్ కవర్లు, కప్పుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని అధికారులు సూచించారు. వీ టికి ప్రత్యామ్నాయంగా ప్రతి ఒక్కరూ జనపనార సంచులు,గుడ్డ సం చులు, స్టీల్ బాటిళ్లను ఉపయోగించేలా అలవాటు చేసుకోవాలని ప్రచా రం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా ఇళ్లలోనే తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలు మరియు ఈవేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు)లను నాలుగు రకాలుగా వేర్వేరుగా వర్గీకరించి మున్సిపల్ వాహనాలకు అందించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ, ఎక్సైజ్ సీఐ సీ తారాం, అటవీ శ్రేణి అధికారి నయీమ్, ఇతర శాఖల ఉన్నతాధికారు లు, మెప్మా మున్సిపల్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణ

మనందరి బాధ్యత

దువ్వూరు, మే 16, ప్రభాతవార్త:

ప్రజల్లో ప్రస్తుత సీజన్లలో డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం ఉం దని, దానిని నివారించే బాధ్యత మన అందరి పైన ఉందని వైద్యా ధికారులు డాక్టర్ సురేష్ బాబు, హేమలతలు తెలిపారు. మండల కేంద్రమైన దువ్వూరులోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మూడు రోడ్ల కూడలి వరకు డెంగ్యూ నివారణ వ్యాధిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమ కాటు వద్దుదోమతెరలు వాడండి, పరిసరాల శుభ్రతే ఆరోగ్యానికి తొలిమెట్టు అంటూ నినాదాలు చేశారు. డెంగ్యూ నివారణ మనం దరి బాధ్యత అని, శుభ్రంగా ఉండాలని, ప్రతి దానిపై మూతలు పెట్టాలని పై మూడు విషయాలను పాటించడం ద్వారా డెం గ్యూను నివారించవచ్చు అన్నారు. వ్యాధుల 2వ పేజీలో

స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

నుండుపల్లె, మే 16, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు డాక్టర్ ఫర్హా ఖానం, డా క్టర్ దిలీప్ ఆధ్వర్యంలో సిబ్బంది మరి యు ఆశా కార్యకర్తలతో కలిసి పరిసరా లు పరిశుభ్రం చెయ్యడం, దోమల వలన వచ్చే వ్యాధుల పైన అవగాహన సమా వేశం ఏర్పాటు చేసి గ్రామములో ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ దిలీప్ తెలియజేసారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతు ప్రతి ఒక్కరు దోమ లు కుట్టకుండా దోమతెరలు వాడవలె నని, వారం రోజులకంటే నీరు నిల్వ ఉంచుకోకుండ పారాబోసి శుభ్రం చేసుకొని, ఆరబెట్టుకొని వాడుకో వలెనని, ప్రతి శుక్రవారం డ్రైడే ప్రోగ్రామ్ లో మురికి నీరు కాలువలు శుభ్రము చేసుకుని, నిల్వవుం డకుండా పారేటట్లు చూసుకోవలెనని, ఇంటిచుట్టూ చెత్త లేకుండా పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకో వలెనని, దోమలు వృద్ధిచెందకుండా రాత్రిల్లు వేపాకు పొగ వేసుకోవలెనని, గ్రామాలల్లో జ్వరములు వచ్చి నచో వెంటనే హాస్పిటల్కి వచ్చి డాక్టర్ తెలియజేసినచో తగిన నివారణ చర్యలు చెపడతామని, దోమలు వృద్ధికాకుండా దోమల నివారణ మందులు పిచికారి(స్ప్రే)చేపిస్తామని తెలియజేసారు, ఈ కార్యక్రమం లో సిహెచ్ఒ రామకృష్ణ యాదవ్,పిహెచ్ఎన్ మాధవి, సూపర్ వైజర్స్ సదాశివారెడ్డి, అలివేలమ్మ, హెల్త్ అ సిస్టెంట్ రామయ్య,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా అధికార ప్రతినిధిగా సర్వోత్తమ్ రెడ్డి నియామకం

పులివెందుల, మే 16: ప్రభాతవార్త :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా సర్వోత్తమ్ రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తిం పు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైఎస్ కుటుంబానికి ఆత్మీ యుడిగా ఉంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. గతంలో పులివెందుల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్గా కూడా సేవలందించినట్లు పేర్కొన్నారు. పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి తనపై నమ్మ కంతో జిల్లా అధికార ప్రతినిధి బాధ్యతలు అ ప్పగించినందుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. అలాగే కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇన్చార్జ్ మనోహర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వైఎస్ భాస్కర్ రెడ్డి, తొండూరు మండల వైఎస్సార్సీపీ ఇన్ చార్జ్ వైఎస్ మధు రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి తదితరులకు ఆయన ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు.పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ నాయకత్వం ఆశయాలకు అను గుణంగా పనిచేస్తానని సర్వోత్తమ్ రెడ్డి స్పష్టం చేశారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల సమగ్ర పారిశుధ్యం

కడప, మే 16 ప్రభాతవార్త:

స్వచ్ఛత కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు ప్రతి ఒక్కరూ తమ కుటుంబ ఆరోగ్య క్షేమం కోసం భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ద్వారా ప్రతినెలా మూడవ శనివారం అత్యంత ప్రాధాన్యత తో నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమములో భాగంగా ఈ మాసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం థీమ్ గా..స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో చెన్నూరు మండలం బయనపల్లి గ్రామ పంచాయతీ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరు కూరి, కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మైదుకూరు పట్టణంలో ప్రారంభించిన 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా పారిశుధ్యంపై ప్రజల్లో నిరంతర అవగాహన కల్పిస్తూ,పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని కేవలం ఆ ఒక్క రోజుకే పరిమితం చేయకుండా, నిరంతర ప్రక్రియగా మార్చి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. గత 14 నెలలుగా జిల్లాలో పా రిశుధ్యం మెరుగైందని, రోడ్ల పక్కన పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్త కుప్పలను చాలా వరకు తొలగించామని చెప్పారు. ప్రతి ఇంటా తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించి, వాటిని సాంకేతిక పద్ధతుల్లో వర్మీ కంపోస్టుగా మార్చి వ్యవసాయానికి ఉపయోగపడేలా రీసైక్లింగ్ చేస్తున్నట్లు వివరించారు. చెత్త నుండి సంపద సృష్టించే వ్యాపారం దేశవ్యా ప్తంగా సుమారుగా 14 వేల కోట్ల రూపాయలకు చేరిందని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య రక్షణ లో ఒకప్పుడు ఏడాదికి ఒక ఇంట్లో 23 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలు వచ్చేవి, కానీ నేడు నెలకు 56 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తున్నాయని 2వ పేజీలో

బస్సు కింద పడి బాలుడికి గాయాలు

మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ తరలింపు

సిద్దవటం మే 16 ప్రభాతవార్త

మండలంలోని బాకరాపేట వద్ద శనివారం బద్వేల్తున్న ఆర్టీసీ అద్దె బస్సు వెనుక టైర్ల క్రింద వినీత్ (10) పడిపోవడంతో తన ఎడమ కాలు పూర్తిగా దెబ్బ తినింది. స్థానికులు చెప్పిన కథనం మేరకు బెంగళూరు పట్టణం శ్రీరామ్ నగర్ గ్రామానికి చెందిన కామాక్షి తన బంధు మిత్రులతో కలిసి తిరుపతి సమీపాన ఉన్న నారాయణ వనం నుండి రైలులో ప్రయాణిస్తూ బాకరాపేట చేరుకున్నారని బ్రహ్మంగారిమఠం గ్రామానికి దైవదర్శనానికి వెళ్లేందుకు బస్సు కోసం వేచి ఉండగా బద్వేలు వైపు వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ఎక్కుతుండగా కండక్టర్ గమనించకుండా ఉండడంతో డ్రైవర్ బస్సు కదిలించడంతో బస్సు వెనుక టైర్ల కింద వినీత్ పడిపోవడంతో తన ఎడమ కాలు పూర్తిగా దెబ్బ తినడంతో తల్లి కామాక్షి సుహతప్పి పడిపోయిందని హటాహుటిన గాయపడ్డ బాలుడిని మెరుగైన చికిత్స సేవలు కోసం కడప రిమ్స్‌కు అంబులెన్స్‌లో తరలించామని స్థానికులు తెలిపారు. జరిగిన సంఘటనపై మండల ఎస్సై హారిక విచారిస్తున్నారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ

సిద్దవటం, మే 16 ప్రభాతవార్త

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి రంగలక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని ఎగువ పేట బస్టాండ్ కూడలి నుండి పోలీస్ లైన్ క్లాస్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా శనివారం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాత్రి వేళలో ఎడిస్, ఈజిప్ట్ దోమ కుట్టడం వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని జ్వరం బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించి మీ గృహాలలో ఉన్న నీటిని పార ద్రోసి మరల నీటిని పట్టుకోవడం వల్ల దోమలు ఉత్పత్తి చెందవని ఇలా చేయడం వల్ల మలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా వైరల్ ఫీవర్ లాంటివి జ్వరాల బారిన పడకుండా ఉండవచ్చని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత తప్పకుండా పాటించాలని ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఉండాలని ప్రతిజ్ఞ చేయించామని తెలిపారు రాత్రి వేళలో ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని గృహాల పరిసర ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా ఉంచాలని తెలిపారు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ్మ, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు హెల్త్ సూపర్వైజర్ మోలాలి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఎం.ఎల్ హెచ్పి, లోకేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు అంజనమ్మ, శారద ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచాంధ్ర

గోపవరం. మే 16. ప్రభాతవార్త.

గోపవరం మండలం, రాచాయ పేట గ్రామ పంచాయతీలోని బెడుసుపల్లి గ్రామంలో స్వచాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమును నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలతో "స్వచ్ఛతా ర్యాలీ" నిర్వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం లో ప్రజలు భాగస్వాములు కావాలని అవగాహన కల్పించడం జరిగింది. ప్రజలతో స్వచ్ఛత కు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, డిప్యూటీ ఎంపీడీవో. హసీనా పిడిఓ. వేమా రెడ్డి సచివాలయం సిబ్బంది, నాయకు ఎల్లా రెడ్డి బలరామి రెడ్డి, జయరామిరెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. అలాగే మండలంలోని మిగిలిన గ్రామ పంచాయతీలలో పిడిఓలు స్వచంద్రా స్వర్ణాంధ్ర కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.

డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత

నివారణకు ప్రజలు, సమాజ భాగస్వామ్యం అవసరం అన్నారు. దోమల ఉత్పత్తి స్థావరాలను నివారించాలని, దోమతెరలు వాడాలని సూచించారు. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, వాంతులు వస్తే ఇంట్లో వైద్యం చేసుకోకుండా సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకోవాలి అన్నారు. డెంగ్యూ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. లార్వా దశ నుండే దోమలను నివారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చంద్రమోళి, రాజగోపాల్, విజయకుమారి, రవికుమార్, శివ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏపీని రోల్ మాడల్‌గా నిలిపిన సీఎం

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్

జమ్మలమడుగు, మే 16, ప్రభాతవార్త:

ఏపీని రోల్ మాడల్‌గా నిలిపిన ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ కొనియాడారు. శనివారం తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిన తెదేపా జాతీయ అధ్యక్షులు, సీఎం మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ యువనేత నారా లోకేష్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఒక అద్భుతమైన నిర్ణయం తతీసుకోవడం జరిగిందన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంతో అభిమానంతో నిర్వహించే మహానాడు పండగను దేశ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రధాని మోదీ పిలుపునకు స్పందిస్తూ ఈ సారి వర్చువల్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించడం గొప్ప బాధ్యతాయువత చర్య అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల ప్రయోజనాలను ముందుగా ఆలోచిస్తూ ఏపీని దేశానికే రోల్ మాడల్‌గా నిలిపారన్నారు. మహానాడు ఒక భావోద్వేగపూరిత వేడుక అయినప్పటికీ దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తతీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించి అభినందించాల్సిన అవసరం ఉంది.

మహానాడు-2026 వర్చువల్ పద్ధతిలో నిర్వహణ..

మహానాడును 2 రోజుల పాటు వర్చువల్ విధానంలో నిర్వహించనున్న తెదేపా. పొదుపు చర్యల్లో భాగంగా కీలక నిర్ణయం తతీసుకున్న సీఎం చంద్రబాబునాయుడు, మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ప్రత్యేక స్టేజీ ఏర్పాటు చేసి ఆన్‌లైన్ ద్వారా మహానాడు నిర్వహణ, రాష్ట్ర వ్యాప్తంగా 1845 క్లస్టర్లలో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొనేలా ఏర్పాట్లు. ఎన్టీఆర్ భవన్ నుంచి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు. సాంకేతికతను వినియోగిస్తూ సంప్రదాయాన్ని కొనసాగించే వినూత్న ఆలోచనతో తెదేపా మరోసారి దేశానికే మార్గదర్శిగా నిలిచిందని బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ అన్నారు.

పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ముద్దనూరు, మే 16 ప్రభాతవార్త :

మండలం రాజుల గురువాయపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ శనివారం నాటి ముచ్చట్లతో, పాత జ్ఞాపకాలతో పులకించిపోయింది. ఈ పాఠశాలలో 2006వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం వైభవంగా జరిగింది. పాఠశాల వీడి దాదాపు 20 సంవత్సరాలు దాటిన తర్వాత సహచర విద్యార్థులంతా ఒకే చోట కలుసుకోవడంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు గౌరవపూర్వకంగా ఆహ్వానించారు. విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, మాధవరెడ్డి, రామమునిరెడ్డి, వెంకటరమణ, రమణమ్మ, సోఫియా సబ్రినా ఈ సమావేశంలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. తమకు క్రమశిక్షణ, విద్యను నేర్పి జీవితంలో స్థిరపడటానికి కారణమైన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను బహూకరించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత మా పాత స్నేహితులను, మమ్మల్ని తీర్చిదిద్దిన గురువులను ఇలా ఒకే వేదికపై కలుసుకోవడం మాటల్లో చెప్పలేని అనుభూతిని ఇస్తోంది" అని పలువురు పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో 2006 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తాలిం ఏ హూనర్ కార్యక్రమానికి విశేష స్పందన

ఏపీ వక్ఫ్‌బోర్డ్ సభ్యుడు జాకిర్ అహ్మద్

ప్రొద్దుటూరు అర్బన్ మే 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్స్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తాలింఎహునర్ కార్యక్రమమునకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభించిందని ఎ.పి వక్స్ బోర్డు సభ్యుడు బేపారి జాకీర్ అహ్మద్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 7,392 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా ప్రధానంగా కడప జిల్లాలో 798 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 17వ తేది మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విజయనగరం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, నంద్యాల, తిరుపతి, అనంతపురం కేంద్రాలలో టాలెంట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్తోపాటు సరైన ఐ.డి ప్రూఫ్ తీసుకొని రావాలని వివరించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్య అందించడం తాలిమ్ఎహునర్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ పరీక్ష ద్వారా ఎంపికైన 250 మంది విద్యార్థులకు ఇంటర్మీడియేట్ రెసిడెన్షియల్ విద్యను ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం ఒక వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. వక్స్ బోర్డు ఆదాయాన్ని, ముస్లింల అభివృద్ధికి, విద్యా వికాసానికి వెచ్చించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు మరియు మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి ఫరాక్ సూచనల మేరకు తాలిం ఎ హునర్ అనే పథకాన్ని ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిందని తెలిపారు.

ఆర్టీసీ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

బద్వేల్ డిపో ఎదుట ఎర్ర బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన, గేట్ మీటింగ్

బద్వేల్ అర్బన్ మే 16 ప్రభాతవార్త :

ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం బద్వేల్ ఆర్టీసీ డిపో నందు ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిపో ఆవరణలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో సెక్రెటరీ నరసింహులు మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాష్ట్ర కమిటీ పలుదఫాలుగా అటు యాజమాన్యంతోను, ఇటు ప్రభుత్వంతోనూ చర్చలు జరిపినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోవడంతోనే రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈ ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యూనియన్ ప్రధాన డిమాండ్లు :

ఆర్టీసీని దఫాలవారీగా ప్రైవేటీకరణ చేయడం అన్యాయం. ఉద్యోగులకు రావాల్సిన కరువు భత్యం (డీఏ) బకాయిలను తక్షణమే చెల్లించాలి. మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించడంతో పాటు, కొత్త వేతన సవరణ కమిషన్ వేయాలి. 'శ్రీశక్తి' పథకం అమలైన నాటి నుండి కండక్టర్లు, డ్రైవర్లపై అనేక పర్యాయాలు దాడులు జరుగుతున్నా ఓపికతో విధులు నిర్వహిస్తున్నారు. యాజమాన్యం వారికి కనీస భద్రత కల్పించాలి. టికెట్లు జారీ చేసే పాత టిమ్స్ మిషన్లలో అనేక సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. పాత వాటి స్థానంలో నూతన మిషన్లను ప్రవేశపెట్టాలి. సాంకేతిక లోపాల వల్ల జరిగే మిషన్ల డ్యామేజీలపై రికవరీలను తక్షణమే నిలిపివేయాలి. మెకానికులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (ఏఏఎస్) వర్తింపజేసి, ఆ తర్వాత వర్తించదంటూ వారి జీతాల నుండి చేస్తున్న రికవరీలను ఆపాలి. ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీనే స్వయంగా నిర్వహించాలి. కాలం చెల్లిన పాత బస్సుల స్థానంలో కనీసం మూడు వేల కొత్త బస్సులను కొనుగోలు చేయాలి. అలాగే ఖాళీగా ఉన్న పోస్టుల్లో కొత్త రిక్రూట్‌మెంట్ చేపట్టి కండక్టర్, డ్రైవర్లను నియమించాలి. "ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే పరిష్కరించాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం." డిపో అదనపు కార్యదర్శి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ యూనియన్ నాయకత్వం ఎన్నిసార్లు చర్చలు జరిపినా మేనేజ్‌మెంట్ నిర్లక్ష్య వైఖరి వల్ల ఉద్యోగుల భవిష్యత్తు అధ్వానంగా తయారైందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే స్పందించి సమస్యల పరిష్కార దిశగా చర్చలు జరిపి ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డిపోకు చెందిన ఉద్యోగులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేశారు.

మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కరించండి

ఒంటిమిట్ట మే 16. ప్రభాతవార్త

రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయాన్ని శనివారం ఈ ఎన్ సి గాయత్రి సందర్శించారు. అర్చకుల ఆధ్వర్యంలో ఆమెకు ఆలయంలోకి ఆహ్వానించారు. శనివారం కావడం చేత తెల్లవారుజామున స్వామివారి అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించి తమ గోత్రనామాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్థానిక నాయకులు మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యపై ఈఎన్ సి కి తెలియడం జరిగింది. ఒంటిమిట్ట మండలంలో నీటి సమస్య ఉన్నదని తెలిపారు. మండలంలో మూడు ప్రధాన తాగునీటి పథకాలు ఉన్నాయని పెన్నా నది, చెయ్యేరు ఆధారంగా నడుస్తున్నాయని వివరించారు. ప్రస్తుతం రెండు నీటి సముదాయాలు పనిచేస్తుండగా వైసిపి హయాంలో పెన్నా నది నుంచి ఒంటిమిట్టకు నీటిని సరఫరా చేసే స్కీం నీటి బావులు మునిగిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయి సమస్య ఏర్పడిందన్నారు. గంగ పేరూరు, పెద్దకొత్తపల్లి , చిన్న కొత్తపల్లి, చెంచు గారి పల్లె, ఒంటిమిట్ట, రాంనగర్, విద్యానగర్, పెన్నా నగర్ ,మలకాటపల్లి, సాలాబాద్, రాచపల్లి,నందనగర్ ,సీతాపురం ,వెంకటాయపల్లి, ఇబ్రహీం పేట దాదాపు 20 గ్రామాలకు పైగా మంచినీటి సమస్య తాండవిస్తోందన్నారు. ఈ పరిష్కారానికి రెండు కోట్ల మేర టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం రాష్ట్రస్థాయి కేంద్ర బిందువు కావడం చేత పలు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు కాబట్టి అత్యంత తొందరగా నీటి సమస్యను పుష్కరించాలని నాయకులు ఈఎన్సి గాయత్రీని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆమె సానుకూలంగా స్పందించి మండలంలో నెలకొన్న నీటి సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని శ్రీ కోదండరామ స్వామి సన్నిధిలో హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఈ నాయక్, ఎస్ ఈ ఏడుకొండలు, డి ఈ కిరణ్ కుమార్ రెడ్డి, ఏ ఈలు దివ్య, మాధవి ,ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి, కొత్తపల్లె. బొబ్బిలి రాయుడు, రాజారెడ్డి, తదితరులు ఉన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల సమగ్ర పారిశుధ్యం

ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ దుర్వినియోగం వల్ల పర్యావరణమే కాకుండా ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, గతంలో వెయ్యి మందిలో ఒకరికి ఇద్దరికి వచ్చే క్యాన్సర్ మహమ్మారి, నేడు 70 నుండి 80 మందికి వచ్చే ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందని డాక్టర్ల నివేదికలను బట్టి స్పష్టమవుతోందని హెచ్చరించారు. వ్యవసాయ రంగంలో డ్రిప్ ఇరిగేషన్ పైపులు, మల్చింగ్ షీట్ల వాడకం పెరిగి పంట దిగుబడి పెరుగుతున్నప్పటికీ, కొందరు రైతులు పంట అయిపోయిన తర్వాత ఆ ప్లాస్టిక్ షీట్లను పొలంలోనే వదిలేసి రోటవేటర్లతో దున్నుతున్నారని అన్నారు. దీనివల్ల భూమిలో 'మైక్రో ప్లాస్టిక్స్' (కంటికి కనిపించని ప్లాస్టిక్ కణాలు) చేరి, అవి పంటల ద్వారా మళ్లీ మానవ శరీరంలోకి ప్రవేశిస్తున్నాయని, కాబట్టి రైతులు మల్చింగ్ షీట్లను సేకరించి రీసైక్లింగ్‌కు పంపాలని విజ్ఞప్తి చేశారు. గామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీడీఓలు, డీపీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ ఈ కార్యక్రమంపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, స్వచ్ఛత కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ ఆరోగ్య క్షేమం కోసం భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లేదా స్వచ్ఛ గ్రామం స్వర్ణ గ్రామం లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగ స్వామ్యం కావాలని కోరారు. సొంత ఇంటి పట్ల మనకు ఎలాంటి బాధ్యత ఉంటుందో, మన ఊరి పట్ల కూడా అలాంటి బాధ్యత ఉండాలనే ఉద్దేశంతో ప్రజలు, ప్రజాప్రతినిధులు పని చేయాలన్నారు. ఈ వారం ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. నేడు సమాజంలో క్యాన్సర్ రేటు విపరీతంగా పెరగడానికి ప్లాస్టిక్ వ్యర్థాలే ముఖ్య కారణమని డాక్టర్ల నివేదికలు స్పష్టం చేస్తున్నాయని హెచ్చరించారు. హోటళ్ల నుండి ప్లాస్టిక్ డబ్బాల్లో వేడి వేడి రసం, కవర్లలో కూరలు తెచ్చుకోవడం వల్ల ఆ ప్లాస్టిక్ కరిగి మన కడుపులోకి పోయి క్యాన్సర్‌కు దారితీస్తోందన్నారు. అలాగే టీ, కాఫీలను ప్లాస్టిక్ కప్పులలో తాగడం కూడా ప్రమాదకరమన్నారు. ఇవన్నీ ఒక్కరోజులో కాకపోయినా మెల్లమెల్లగా అలవాటు మార్చుకోవాలని, హోటళ్ల నుండి తెచ్చుకోవడానికి మన సొంత గిన్నెలు వాడుకోవడం మంచిదని సూచించారు. కలెక్టర్ నేతృత్వంలో మండలంలోని గ్రీన్ అంబాసిడర్లందరినీ ఒకచోట చేర్చి నెలకు ఒకటి లేదా రెండు సార్లు ఒక ఊరిని ఎంచుకుని 'ఫుల్ డీప్ క్లీనింగ్' చేసే కార్యక్రమాన్ని రెండు వారాల క్రితం కమలాపురంలో ప్రారంభించామని తెలిపారు. దేవరాజుపల్లె గ్రామంలో దీనిని నిర్వహించామని, వచ్చే వారం చెన్నూరు మండలంలో నిర్వహించడానికి ఎంపీడీఓ తేదీ ఖరారు చేయాలని కోరారు. గ్రీన్ అంబాసిడర్లను గౌరవించడం అంటే వారిని నెత్తిన పెట్టుకోవడం కాదు, వారు వీధులు శుభ్రం చేస్తుంటే వారి పక్కనే మళ్లీ చెత్త వేయకుండా ఉండటం, రోడ్లపైకి నీళ్లు వదలకుండా ఉండటమే వారికి మనం ఇచ్చే గౌరవమన్నారు. ప్రజలందరూ తడి చెత్త, పొడి చెత్తను విడివిడిగా అందించి వారికి సహకరిస్తే మన ఊర్లు మరింత పరిశుభ్రంగా మారుతాయని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం ముగింపులో డీపీఓ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలందరూ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తామని, ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని నిర్మిస్తామని, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన, సుభిక్షమైన, ఆనందకరమైన ఆంధ్రరాష్ట్రాన్ని అందించడానికి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర నిర్మాణంలో భాగస్వాములమవుతాము" ప్రతిజ్ఞ చేశారు.

బక్రీద్ పండుగ నేపథ్యంలో పీస్ కమిటీ సమావేశం

కడప మే 16 ప్రభాతవార్త :

త్వరలో జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా కడప జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పీ ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పీ ఈ. బాలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని పోలీస్ అధికారులు మరియు అన్ని మతాల మత పెద్దలతోసనివారం సాయంత్రం కడప డి.ఎస్.పీ కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పీ ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పీ ఈ. బాలస్వామి రెడ్డి మాట్లాడుతూ, మత సామరస్యానికి ప్రతీక అయిన కడప జిల్లాలో బక్రీద్ పండుగ ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో హిందూ, ముస్లిం మత పెద్దలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌పిటిఎల్ పరీక్షల్లో కేఎల్ఎం విద్యార్థినుల విశేష ప్రతిభ.

నిన్న విడుదలైన ఎన్‌పిటిఎల్ పరీక్షలో స్థానిక కే ఎల్ ఎం విద్యార్థినులు అద్భుతంగా రాణించారు. జాతీయ స్థాయిలో ఎలైట్ గోల్డ్ సాధించారు. ప్రస్తుతం ఈ సి ఈ బ్రాంచ్ చదువుతున్న ఆక్స్య సుల్తానా 96 శాతంఏ. రజిత 95 శాతం లక్ష్మీ వాసంతి 90 శాతంవిజయ లక్ష్మీ 90 శాతంసాధించి ఎలైట్ గోల్డ్ స్థానం పొందారు. మరియు 23 మందిఎలైట్ సిల్వర్ నందు స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ రాజేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్‌డా. కే.చంద్ర ఓబుల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రత్నమ్మ, ఈసిఈ విభాగాధిపతి ఎస్. అమీనుల్లా, సిబ్బంది విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు.

జూదరులపై పోలీసుల ఉక్కుపాదం

రూ 2.75 లక్షల నగదు స్వాధీనం

వేంపల్లి: మే 16 ప్రభాతవార్త

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ హెచ్చరించారు. శనివారం మండలంలోని బక్కన్న గారి పల్లె సమీపంలో జూదం ఆడుతున్న ఎనిమిది మంది జూదరులను వేంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారి వద్ద నుండి రెండు లక్షల 75 వేల రూపాయల నగదు ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే జూదం, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక చర్యలను ఏమాత్రం సహించబోమన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. వేంపల్లి పోలీసులు సమయానికి స్పందించి జూదరులను పట్టుకోవడం అభినందనీయమని తెలిపారు. జూదరులను అరెస్టు చేసిన వేంపల్లి సీఐ నరసింహులు, ఎస్ఐలు తిరుపాల్ నాయక్, తాహిర్ హుస్సేన్, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

వేసవికాలంలో మజ్జిగ వితరణ అభినందనీయం

ఏపీ ఆర్యవైశ్య మహాసభ డైరెక్టర్ కెవి సుబ్బారావు

బద్వేలు అర్బన్ మే 16 : ప్రభాతవార్త :

వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చుట కొరకు ప్రతిరోజు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషకరమని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ డైరెక్టర్ కెవి సుబ్బారావు అన్నారు, బెంగళూరు నివాసి పైడా సురేష్ బాబు, సతీమణి వాణి శైలజలు శనివారం బద్వేల్ పట్టణంలో చల్లటి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మైదుకూరు రోడ్డులో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఎండ తీవ్రతకు అల్లాడుతున్న పలువురు పాదచారులకు, ప్రయాణికులకు ఈ సందర్భంగా చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ డైరెక్టర్ కె.వి. సుబ్బారావు, ప్రముఖ విద్యావేత్త సి.వి. నాగేశ్వరరావు, ఉరిమి సుబ్బారావు, కొలిశెట్టి సుబ్బారావు, జొన్నలగడ్డ సుధాకర్, తులసి వెంకట సుబ్బయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

బద్వేల్‌లో వైభవంగా శనైశ్చర జయంతి వేడుకలు

అనఘాదేవి దత్తాత్రేయ ప్రాంగణంలో భక్తుల ప్రత్యేక పూజలు

భక్తిశ్రద్ధలతో తైలాభిషేకాలు, అర్చనలు నిర్వహించిన భక్తులు

బద్వేల్ అర్బన్, మే 16 ప్రభాతవార్త:

స్థానిక అనఘాదేవి దత్తాత్రేయ ప్రాంగణంలోని శనైశ్చరస్వామి ఆలయంలో శనివారం శనైశ్చర జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి అత్యంత భక్తిశ్రద్ధలతో తైలాభిషేకాలు సమర్పించి, దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీనుస్వామి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు వేదమంత్రోచ్చారణల నడుమ కన్నులపండువగా సాగాయి.

ప్రత్యేక ఆకర్షణగా తైలాభిషేకం

వద్దిబోయిన శారద ఆధ్వర్యంలో స్వామివారికి నిర్వహించిన తైలాభిషేక పూజల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఉభయదాతలుగా వ్యవహరించిన రామకృష్ణ రాధా దంపతులు, వెంకట సుబ్బయ్య కుటుంబ సభ్యులు, సుమర్స్ వెంకటేశ్వరరావు నాగ పార్వతి దంపతులు, మరియు శంబు ప్రసాద్‌లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉభయదాతలకు, భక్తులకు ఆలయ నిర్వాహకులు వద్దిబోయిన శారద కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, శేషవస్త్రాలతో సత్కరించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు. శనైశ్చర జయంతిని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయ ప్రాంగణానికి చేరుకుని పెద్ద ఎత్తున ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి, స్వామివారికి తమ కానుకలను, పూజా ద్రవ్యాలను సమర్పించి భక్తిప్రపత్తులను చాటుకున్నారు. భక్తుల రాకతో అనఘాదేవి దత్తాత్రేయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది.

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి

నాగిరెడ్డి మల్లికార్జునరెడ్డి, పిడుగుపల్లి, కలసపాడు (మండలం), కడప (జిల్లా) నా B.Tech Orginal Certificates పోయినవి 20.05.2024 ఎక్కడ దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ చిరునామాకు కానీ లేదా ఈ మొబైల్ నెంబర్ కు 7893630265 తెలియజేయగలరు. ఈ సర్టిఫికెట్స్ ఎవరైనా దుర్వినియోగం చేయడానికి ప్రయత్నించిన ఇందుకు నేను బాధ్యున్ని కాను.

వృద్ధాశ్రమంలో అల్పాహారం, పండ్లు, మజ్జిగ పంపిణీ

బద్వేల్ అర్బన్ మే 16 : ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలో మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేశ్ జన్మదిన వేడుకలు శనివారం బద్వేల్ పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ డైరెక్టర్ కె.వి. సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీజీ వెంకటేశ్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ.. ముందుగా స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆయన పేరిట అర్చకులు ప్రత్యేక అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం, సమాజంలో ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధుల ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు అల్పాహారం, తినుబండారాలు, మరియు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమ ఆవరణంలోనే టీజీ వెంకటేశ్ జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నిస్సహాయులకు సేవ చేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం అందరికీ ఆదర్శనీయమని పలువురు కొనియాడారు. అలాగే మైదుకూరు రోడ్డు అన్న క్యాంటీన్ వద్ద పలువురు పాదాచార్యులకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఘనమైన వేడుకల్లో మార్కెట్ యార్డు డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజు,వార్త రమణ ప్రముఖ విద్యావేత్త సి.వి. నాగేశ్వరరావు, ఉరిమి సుబ్బారావు, సముద్రాల పుల్లయ్య, సముద్రాల వెంకటేశ్వర్లు, గుడుగుంట్ల రామప్రసాద్, చిందుకూరి ప్రసాద్, దాసో సతీష్‌లతో పాటు పట్టణంలోని పలువురు ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, టీజీ వెంకటేశ్‌కి డిజిటల్ మరియు సామాజిక మాధ్యమాల ద్వారా కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

రాఘవరెడ్డిపై చేసిన విజయ్ ఆరోపణలు నిరాధారం

పులివెందుల, మే 16 , ప్రభాతవార్త :

పులివెందులకు చెందిన విజయ్‌కుమార్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో పోలీసుల పనితీరు, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవగాహన రాహిత్యంతో కూడుకున్నవని వైసీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయం నందు శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసీపీ నాయకులు పద్మనాభ రెడ్డి, నాగేంద్రరెడ్డి, కొంగనపల్లి రవి, మాజీ కోఆప్షన్ సభ్యుడు చంద్రమోళి, భాస్కర్‌రెడ్డి లు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న పులివెందులలో అక్రమ పేకాట కేంద్రాలు నిర్వహిం చడం, పేదల భూములపై అక్రమ కబ్జాలకు పాల్పడటం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి పోలీసుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో సాధారణ ఉద్యోగిగా జీవనం సాగించిన విజయ్‌కుమార్‌రెడ్డి ప్రస్తుతం విలాసవంతమైన జీవితం గడుపుతూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. పుట్టిన రోజు వేడుకల పేరుతో చిన్నారులకు మద్యం అందిస్తూ సోషల్ మీడియాలో వీడియోలు ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే కృష్ణుడి గుడి సమీపంలోని ప్లాట్లు, కోతి సమాధి వద్ద భూముల విషయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. ఆర్డీవో కార్యాలయంలో పేదల సమస్యల పరిష్కారం కోసం వైసీపీ నాయకులు వెళ్లిన సమయంలో అనుమతి లేకుండా గన్‌మెన్‌లతో వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం జరిగిందని ఆరోపించారు. అంబకపల్లి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

నాగరాజు హత్య కేసును ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రస్తావించడం తగదన్నారు. పులివెందుల అభివృద్ధికి కృషి చేసిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జరిగిన ఘటనలను వక్రీకరించి వైసీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టిం చేందుకు ప్రయత్నిం చారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న పోలీసు అధికారులు నిజాయితీగా విధులు నిర్వహిస్తున్నారని, వారి కట్టుదిట్టమైన చర్యల వల్ల అక్రమ కార్యకలాపాలు అరికట్టబడుతున్నాయనే అసహనంతోనే విజయ్ కుమార్‌రెడ్డి ఇలాంటి వ్యాఖ్య లు చేస్తున్నారని వైసీపీ నాయకులు ఆరోపించారు. ఇకనైనా ఆధారరహిత ఆరోపణలు మానుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు హెచ్చరించారు.

ఈనెల 20న కెమిస్టుల బందును జయప్రదం చేయాలి

బద్వేల్ మెడికల్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల రాధాకృష్ణ

బద్వేల్ అర్బన్, మే 16 ప్రభాతవార్త :

ఈనెల 20వ తారీఖున బద్వేల్ పట్టణంలో జరగబోవు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగబోవు బందును జయప్రదం చేయాలని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల రాధాకృష్ణ గౌరవ అధ్యక్షులు కేవీ సుబ్బారావు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ ఈఫార్మసీల నియంత్రణ, అన్యాయమైన డిస్కౌంట్ విధానాలకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా కెమిస్ట్స్ !! డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (ఐటిసీడ్) ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 20న (బుధవారం) దేశవ్యాప్త బంద్ లో పాల్గొంటున్నట్లు బద్వేల్ కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 12.40 లక్షలకు పైగా కెమిస్టులు, వారిపై ఆధారపడిన సుమారు 5 కోట్ల మంది జీవనాధారం ఈఫార్మసీల కారణంగా ప్రమాదంలో పడిందని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ విక్రయాల వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు పొంచి ఉందని వారు హెచ్చరించారు. ప్రజారోగ్యానికి ముప్పు: భౌతిక ధృవీకరణ లేకుండా మందుల విక్రయం, ఏఐ ఆధారిత నకిలీ ప్రిస్క్రిప్షన్లు, యాంటీబయోటిక్స్ మరియు అలవాటు కలిగించే మందుల విక్రయాల వల్ల యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎన్ఆర్) వంటి సమస్యలు పెరుగుతున్నాయన్నారు. పెద్ద కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్లతో మార్కెట్‌ను నియంత్రించాలని చూడటం వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చిన్న కెమిస్టుల మనుగడ కష్టమవుతోంది. తాత్కాలిక నిబంధనల రద్దు: కోవిడ్ సమయంలో జారీ చేసిన అత్యవసర నోటిఫికేషన్ (జి ఎస్ ఆర్ 220(ఈ))ను తక్షణమే

ఉపసంహరించుకోవాలని, డ్రగ్ రూల్ 65ని బలహీనపరిచే చర్యలను ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ప్రధాని నరేంద్ర మోదీకి వినతి పత్రాలు సమర్పించినా ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే బంద్‌కు పిలుపునిచ్చినట్లు అసోసియేషన్ తెలిపింది. “ఇది కేవలం వ్యాపార సమస్య కాదు, రోగుల భద్రతకు సంబంధించిన అంశం“ అని ఏఐఓ సిడి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ కెమిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. రాధాకృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు కె.వి. సుబ్బారావు, వి. మురళీధర్ రెడ్డి, కార్యదర్శి డి. సుబ్బరాజా, కోశాధికారి ఎం. సుధాకర్, ఉపాధ్యక్షులు సి.వి. సుబ్బారెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి: సీపీఎం నిరసన

బద్వేలు అర్బన్, మే 16, ప్రభాతవార్త:

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ బద్వేల్ పట్టణంలో శనివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. సైకిల్‌కు మోటార్‌ను తాళ్లతో కట్టి ప్రధాన రహదారిపై లాక్కెళ్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి. చాంద్ బాషా మాట్లాడుతూ, ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై మరింత భారం మోపిందని విమర్శించారు. పెరుగుతున్న ఇంధన ధరల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా అధికమై సామాన్య ప్రజల జీవనం కష్టమవుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తోందని, ప్రజలపై పన్నుల భారం మోపుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్తోందని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, నీట్ పరీక్షలలో అవకతవకలు వంటి అంశాలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై కార్మికులు, రైతులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని

పిలుపునిచ్చారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జి. నాగార్జున, ఇ. రమణయ్య, అన్వర్ బాషా, మూర ప్రసాద్, వెంకటపతి, గంప సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ అభివృద్ధిలో BRC పాత్ర అత్యంత కీలకం

కడప మే 16 , ప్రభాతవార్త

జిల్లా రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో మండల స్థాయి నోడల్ బయో రిసోర్స్ సెంటర్ ఓనర్లకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమం రెండో రోజు విజయవంతంగా జరిగింది. శిక్షణలో భాగంగా పాల్గొన్న వారికి ఒంటిమిట్ట మండలంలోని సుబ్బారెడ్డి బయో రిసోర్స్ సెంటర్‌కు క్షేత్రస్థాయి సందర్శన ఏర్పాటు చేసి, ప్రకృతి వ్యవసాయంలో అనుసరిస్తున్న పద్ధతులపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కషాయాలు, జీవ ద్రావణాల తయారీ విధానాలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. వాటి తయారీ, వినియోగం, పంటలపై కలిగే ప్రయోజనాల గురించి వివరంగా తెలియజేశారు. రైతులకు ఉపయోగపడే సహజ వ్యవసాయ పద్ధతులను క్షేత్రస్థాయిలో అర్థమయ్యే విధంగా వివరణ అందించారు. అనంతరం సుబ్బారెడ్డి ఏగ్రేడ్ మోడల్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన అధికారులు, అక్కడ అమలు చేస్తున్న సమగ్ర వ్యవసాయ విధానాలను పరిశీలించారు. ఆయన మోడల్‌లో అరటిని ప్రధాన పంటగా వేస్తూ ఐదు రకాల అంతర పంటలను సాగు చేస్తూ ఆదాయ వనరులను పెంచుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న విధానాన్ని

వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు గారు మాట్లాడుతూ, ప్రస్తుతం మండల స్థాయిలో నోడల్ తీళిది ఓనర్లకు శిక్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో తీళిదిల ప్రాముఖ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, BRCలు వ్యవసాయ విస్తరణలో కీలక పాత్ర పోషిస్తాయి. వాటిని సమర్థవంతంగా నిర్వహించాలి. ఫీల్డ్‌లో శాస్త్రీయ దృక్పథంతో పనిచేయాలి. రైతులకు సూచనలు ఇచ్చేటప్పుడు పంటల వ్యాధులు, వాటి నివారణకు ఉపయోగించే మందులు, మోతాదు, వినియోగ సమయం వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి” అని తెలిపారు. అలాగే తీళిది ఓనర్లు ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా నేర్చుకుని రైతులకు సరైన మార్గదర్శకత్వం అందించడం ద్వారా ప్రకృతి వ్యవసాయం మరింత విస్తరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వసంత కుమారి, యంగ్ ప్రొఫెషనల్ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

పులివెందులలో పర్యటించిన

శాప్ బోర్డు సభ్యురాలు రజనీ

వైఎస్సార్ స్పోర్ట్స్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, హాకీ మైదానం పరిశీలన

హాకీ అకాడమీ భవనం త్వరలో ప్రారంభిస్తామని హామీ

విద్యార్థులతో ముచ్చటి స్తున్న శాప్ బోర్డు సభ్యురాలు రజనీ

పులివెందుల, మే 16, ప్రభాతవార్త :

పులివెందుల పట్టణంలో ఆంధ్రప్రదేశ్ శాప్ బోర్డు సభ్యురాలు రజనీ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ స్పోర్ట్స్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ను ఆమె సందర్శించి అక్కడి సదుపాయాలను పరిశీలించారు. ముందుగా వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ భవనాన్ని పరిశీలించిన రజనీ, అనంతరం హాకీ క్రీడా మైదానాన్ని సందర్శించి అక్కడ సాధన చేస్తున్న క్రీడాకారులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమై మధ్యలో నిలిచిపోయిన హాకీ అకాడమీ భవనం గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆమె స్పందించారు. హాకీ అకాడమీ భవనాలను విడతల వారీగా ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండో దశలో పులివెందుల హాకీ అకాడమీ భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే హాకీ అకాడమీ పూర్తిస్థాయిలో ప్రారంభం కావడానికి ఉన్నతాధికారులతో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్‌డీవో గౌస్, స్టేడియం సూపర్‌వైజర్ బ్యాడ్మింటన్ కోచ్ యేసుదాసు, హాకీ కోచ్ రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

బద్వేల్ మున్సిపల్ సమస్యలపై కమిషనర్‌కు వినతి పత్రం

బద్వేలు అర్బన్ ,మే 16, ప్రభాతవార్త

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ వి.వి. నరసింహారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, నెల్లూరు రోడ్డులోని వెంకటేశ్వర దేవస్థానం నుంచి కింగ్ ప్లాజా వరకు తెలుగు గంగ తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఆదిఆంధ్ర బంకపాలెం, కుమ్మరిమిట్ట బీసీ కాలనీల్లో రోడ్డు సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గుప్తానగర్, వినాయకనగర్, వెంకటయ్యనగర్, సుబ్బరామయ్యనగర్, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆంజనేయనగర్, వీరారెడ్డి కాలేజీ సమీపంలోని కోటిరెడ్డినగర్ ప్రాంతాలకు ఉపయోగపడే స్మశానవాటిక సుశీలమ్మ వడ్లమిల్లు సమీపంలో ఉండగా, ప్రస్తుతం ముళ్లకంపలతో కమ్ముకుపోయి శవాలను పూడ్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకట సుబ్బయ్య రాయల్, దళిత మోర్చా అధ్యక్షుడు బంక సుబ్బరాయుడు, నాయకులు బంక ప్రవీణ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆన్ లైన్ శిక్షణా తరగతులు మాత్రమే నిర్వహించాలి

కలసపాడు, మే 16 ప్రభాతవార్త:

ఉపాధ్యాయులకు నిర్వహించాలనుకునే వృత్యంతర శిక్షణా కార్యక్రమాలను ఆన్ లైన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని ఏఐఎఫ్ఇటిఓ(ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్)జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం రమణారెడ్డి కలసపాడులో మాట్లాడుతూ రోజుల తరబడి,సుదూర ప్రాంతాలలోని జిల్లా కేంద్రాలలో రెసిడెన్షియల్ శిక్షణాతరగతుల పేరిట ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, అటువంటి ఆలోచనను విరమించుకోవాలని కోరారు. శిక్షణా తరగతులు తప్పనిసరి అయితే ఆన్ లైన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు తెరిచే సమయంలో ఉపాధ్యాయులను శిక్షణాల పేరుతో బడులకు దూరం చేస్తే అడ్మిషన్లు తగ్గిపోయి,ప్రభుత్వ పాఠశాలలు దారుణంగా దెబ్బతినే అవకాశం ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో శిక్షణా తరగతులలో సాంకేతికతను ఉపయోగించుకుని ఆన్లైన్ ద్వారా నిర్వహిస్తే,అటు ప్రభుత్వానికి,ఇటు ఉపాధ్యాయులకు ఖర్చులు తగ్గడంతో పాటు,ఇంధన పొదుపు కూడా అయ్యే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అదే విధంగా పాఠశాలలు తెరిచే నాటికి అన్ని పాఠ్యపుస్తకాలు,విద్యార్థిమిత్ర కిట్లు తదితరాలన్నీ పాఠశాలలకు చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అడ్మిషన్లు చేసుకోవడంలో ఎదురవుతున్న ఇబ్బందులను,సాంకేతిక సమస్యలను పరిష్కరించాలన్నారు. లక్షలకు లక్షలు వెచ్చించి కార్పొరేట్ పాఠశాలల్లో చదివించే వారికి పదిహేను వేలు తల్లికి వందనం అందించడం ఎంతవరకు సబబో ఆలోచించాలన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన విద్య,వైద్య రంగాలను ప్రైవేటు మరియు కార్పోరేట్ల చేతుల్లోకి వెళ్లకుండా చేసి, పేద మరియు మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండేలా సంస్కరణలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

డెంగ్యూ వ్యాధిని అంతం చేయండి

బ్రహ్మంగారిమఠం మే 16 ప్రభాతవార్త

దోమలను నివారించి డెంగ్యూ వ్యాధిని అంతం చేయాలని బి.మఠం వైద్యాధికారి సంపత్ కుమార్ అన్నారు. శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బి.మఠం పీహెచ్సీ వైద్య సిబ్బంది బ్యానర్లు చేతపట్టి దోమ పుట్టకూడదు కుట్టకూడదు,పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలిలార్వా దశలోనే దోమలను అంతం చెయ్యాలటూ నినాదాలు చేస్తూ వీధులలో ర్యాలీ,ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్టు అను దోమ వలన ఈ వ్యాధి వస్తుందన్నారు. డెంగ్యూ వ్యాధి ప్రాణాంతకరమైన వ్యాధి అని,అందువల్ల దోమ కాటుకు గురవకుండా దోమతెరలు వాడాలని ఆయన సూచించారు. అలాగే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించి ప్రతి ఇంట్నిటీకి వెళ్లి లార్వా సర్వే నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే వైద్యం పేరుతో 104,విలేజ్ హెల్త్ క్లినిక్,అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులను నిర్వహించి మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రమాదం జరిగిన చోటికి తక్షణమే 108 సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని సదుపాయాలు ఉన్నాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు మాధవ, వెంకటరెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్ రమణ కుమార్,ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్లు జోష్న,విజయలక్ష్మి అలాగే వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూళనలో

మహిళల పాత్ర కీలకం

మదనపల్లె, మే 16 ప్రభాతవార్త :

ప్లాస్టిక్ నిర్మూళనలో మహిళల పాత్ర కీలకమంటూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహిళలకు ఉచితంగా జనుపనార బ్యాగులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమంలో డ్వాక్రా, మెప్మా సంఘాల పాత్ర కీలకమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులపై ప్లాస్టిక్ నిర్మూళనకు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణమంతా పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం మధుసూదన్‌రెడ్డి, సిఈఓలు అనిత, భానుప్రకాష్, ఛైర్మెన్ నవీన్‌చౌదరి, మహిళలు పాల్గొన్నారు. అనంతరం ఈశ్వరమ్మ కాలనీలో టిడిపి జెండా విష్కరణ ఎమ్మెల్యే చేపట్టారు. ఈశ్వరమ్మ కాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రోడ్లు, కాలువల అభివృద్దే ప్రధాన లక్ష్యం అన్నారు.

పెట్రోల్, డీజల్ ధరలు తగ్గించాలని సిపిఎం డిమాండ్

ఆటోకు తాడుకట్టి లాగుతూ వినూత్న నిరసనలు

మదనపల్లె, మే 16 ప్రభాతవార్త :

పెంచిన డీజల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం పెంచిన ధరలను నిరసిస్తూ మార్కెట్‌యార్డు ముందు ఆటోకు తాడుకట్టి లాగుతూ వినూత్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు. గ్యాస్, పెట్రోల్, డీజల్ ధరలను తగ్గించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సరిపడా చమురు నిల్వలు ఉన్నాయని ఇప్పటి దాకా కేంద్ర ప్రభుత్వం చెప్పి ఎన్నికలు పూర్తి కాగానే చమురు ధరలు పెంచడం ప్రజలను మోసగించడమే అన్నారు. ప్రధాని మోడీ పొదుపుచర్యలు ప్రకటించడానికి అసలు కారణం ధరల పెంపుదల కోసమే అన్నారు. ధరలు పెంచి సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. చిన్న చిన్న హోటళ్ళు మూతపడి ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారన్నారు. నిత్యవసర ధరలు కూడా ఆకాశాన్నింటుతున్నాయన్నారు. పెంచిన ధరలను తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, రామక్రిష్ణ, శ్రీరాములు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థినులకు నగదు బహుమతులు

బోధించిన ఉపాధ్యాయుడే పురష్కారాలు అందజేత

మదనపల్లె, మే 16 ప్రభాతవార్త:

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ చాటి గణితంలో వందకు వందశాతం సాధించిన విద్యార్థినులకు ఒకొక్కరికి రూ.5వేలు చొప్పున గణిత బ్రహ్మ బావాజాన్ నగదు బహుమతులు అందజేశారు. తాను బోధించిన తరగతి విద్యార్ధిని నిగారా సుల్తానాకు, మదనపల్లె జడ్పి ఉన్నతపాఠశాలలో 582 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన బరీరా అనే విద్యార్థినులకు ఆయన నగదు బహుమతిని అందజేశారు. శనివారం తన కటుంబసభ్యులతో విద్యార్తినుల ఇళ్ళకు వెళ్ళి నగదు బహుమతులతో పాటు పుష్పగుచ్ఛం, స్వీట్లు అందజేశారు. విద్యార్తినిలకు నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించిన ఉపాధ్యాయులు బావాజాన్ దాతృత్వానికి అందరూ ఆయనను అభినందించారు.

నేడు వెలుగుస్కూల్‌లో మూర్చవ్యాధి శిబిరం

మదనపల్లె, మే 16 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థలో ఆదివారం మూర్చ వ్యాధిపై ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి రెండు నెలలకు ఒక్కసారి మూడవ ఆదివారం నిర్వహించే ఈ వైద్యశిబిరంలో మూర్చ వ్యాధిగ్రస్తులు పాల్గొని ఉచితంగా వైద్యపరీక్షలు పొందాల్సిందిగా ఆయన కోరారు. జిబిఆర్ పౌండేషన్ డాక్టర్ శివనారాయణ ఎండిడిఎం న్యూరో స్పూర్తితో ఈ వైద్యశిబిరం నిర్వహిస్తున్నారన్నారు. ఉదయం 9గంటల నుంచి 1గంట వరకు వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు, సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. నెలకు మందులకు రూ.100, రెండు నెలలకు రూ.200లు తీసుకొని రావాలని తెలిపారు.

పెట్రోల్ డీజిల్ పెంచిన ధరను ఉపసహరించుకోవాలి

రాజంపేట, మే 16 ప్రభాతవార్త

పెట్రోల్ డీజిల్ పెంచిన ధరను వెంటనే ఉపసహరించుకోవాలనిసిఐటియు డిమాండ్ చేసింది. ఇచ్చిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా శనివారం రాజంపేట ఎన్జీవో హోమ్ దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ పెంచమని చెప్పి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరిగేటప్పుడు కేంద్ర మంత్రులు కూడా ఏ ధరను పెంచమని చెప్పి ప్రజలు మభ్యపెట్టారు . ఇప్పటికే ప్రజలు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోయి అమెరికా ఇరాన్ యుద్ధం వల్ల వ్యాపారాలు అన్ని రకాల సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే ఈరోజు ఉన్నపలంగా డీజిల్ పెట్రోల్ పెంచడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. ప్రజలపై భారం పడకుండాకేంద్ర ప్రభుత్వమే ఈ భారాన్ని భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమణ ఓబయ్య ప్రసాదు ఎం రమణ లక్ష్మీదేవి రెడ్డయ్య జి పెంచలయ్య జి లక్ష్మీదేవి , కోదండమ్, సుబ్రమణ్యం ,రాజేశ్వరమ్మ పాల్గొన్నారు

పెరిగిన టమోటా ధరలు

మదనపల్లెలో కిలో రూ.35

మదనపల్లె, మే 16 ప్రభాతవార్త:

టమోటా ధరలు గత నాలుగు రోజులుగా పెరుగుతుండడంతో రైతుల్లో ఆనందోత్సవాలు నెలకొంటున్నాయి. శనివారం మదనపల్లె మార్కెట్‌యార్డులో పది కేజీల టమోటా బాక్స్ రూ.330నుంచి 350ల వరకు ధరలు పలికాయి. కిలో టమోటా మార్కెట్‌యార్డులో రూ.35ల వరకు ధర పలికింది. 410 మెట్రిక్ టన్నుల టమోటాలను మార్కెట్‌యార్డుకు రైతులు తీసుకొచ్చారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, ఛైర్మెన్ జంగాల శివరామ్, సెక్రటరీ జగదీష్‌ల చొరవతో మార్కెట్‌యార్డులో 15కేజీల టమోటా బాక్స్‌లు వేలం పాటలు నిర్వహించడం వల్ల రైతులు అధికంగా టమోటాలను మార్కెట్‌యార్డుకు తీసుకొస్తున్నారు. గతంలో 30కేజీల టమోటాబాక్స్‌లను వేలంపాటలు నిర్వహించేవారు. రైతులకు లాభదాయకంగా ఉండే విధంగా 15కేజీల బాక్సులను వేలంపాటలు నిర్వహించాలని చర్యలు తీసుకోవడంతో మదనపల్లె డివిజన్‌లోని టమోటా రైతులు అధికంగా యార్డుకు వస్తున్నారు. ధరలు కూడా పెరుగుతుండడంతో రైతులు లాభాలవైపు ఉంటున్నారు. మార్కెట్‌యార్డులో కూడా సెక్రటరీ జగదీష్ రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రధానంగా మరుగుదొడ్లు, నీటి ఎద్దడి నివారణ, పారిశుధ్య ఏర్పాట్లకు చర్యలు తీసుకొంటున్నారు. టమోటాకు బయట ప్రాంతాల్లో డిమాండ్ ఉండడ వల్ల ధరలు పెరిగాయిన వ్యాపారస్తులు చెబుతున్నారు. వేసవిలో అధికంగా ఖర్చు చేసి సాగుచేసిన టమోటా రైతులకు ధరలు ఊరట కలిగిస్తున్నాయి.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్, మే 16, ప్రభాతవార్త

స్థానిక రోటరీ క్లబ్ సభాభవనంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు రొటేరియన్ పిహెచ్ఎఫ్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రోటరీ ఫౌండేషన్ ద్వారా 3160 రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం కె రవీంద్ర ఆధ్వర్యంలో మహిళా సాధికారత కొరకు సరఫరా చేయబడిన 10 కుట్టు మిషన్లను నిరుపేద మహిళలైన లబ్ధిదారులు అండ్ల గుత్తి సునీత, గిడ్డంగి సోనియా, మంగరాజు కళావతి, ఆకుమల్ల రూతు, ఎద్దుల శిల్ప, బొమ్మిశెట్టి లక్ష్మీదేవి, ఇల్లూరి శివమ్మ, మున్నంగి అమ్ము, పిఎస్ గురమ్మ,పోతుపిల్లి లలితలకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రోటరీ ఫౌండేషన్ ద్వారా వచ్చిన కుట్టుమిషన్లను నిరుపేద మహిళల స్వావలంబన ఆర్థిక పురోగతిని దృష్టిలో ఉంచుకొని కుటుంబ పోషణలో భాగస్వాములై చేయూత నందించే దిశగా వినియోగించుకుంటారన్న సదుద్దేశంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషదాయకమన్నారు. పిడిజి ఎం మిఎన్ ప్రభు సీనియర్ రొటేరియన్ కొవ్వూరు రమేష్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా రోటరీ ఇంటర్నేషనల్ సేవలు విస్తృతంగా ఉన్నాయని విద్యా సేవలో భాగంగా పాఠశాలల నిర్మాణం నిర్వహణ సైకిళ్లు పంపిణీ డెస్క్ ల పంపిణీ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాలతో పాటు వైద్య సేవలు కూడా అందజేస్తున్నామని, ఉదాహరణకు మన రోటరీ కంటి ఆసుపత్రి అందించే సేవలు అభినందనీయమని తెలియజేశారు. వైస్ ప్రెసిడెంట్ గండ్లూరు శ్రీధర శర్మ మాట్లాడుతూ రోటరీ ఫండ్ రెండు రకాలుగా ఉంటుందని ఒకటి సభ్యత్వం ద్వారా రెండవది టిఆర్ఎఫ్ ద్వారా రోటరీ ఇంటర్నేషనల్‌కు పంపిన మొత్తాన్ని ప్రపంచ వ్యాప్తంగా అన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తారని అందులో భాగంగానే

మనకు డిస్ట్రిక్ట్ గవర్నర్ ద్వారా కుట్టు మిషన్లు సరఫరా చేశారని వీటిని సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని తెలియజేశారు.మాస్టర్ ఆఫ్ సెర్మనీ బేపారి జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ పేద మహిళల కోసం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన ఈ కుట్టు మిషన్లను సోదరీమణులందరూ సద్వినియోగం చేసుకొని కుటుంబం యొక్క అభివృద్ధికి మీరు కృషి చేయాలని అప్పుడే ఈ సేవా కార్యక్రమానికి సార్థకత లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సెక్రెటరీ పాలగిరి ఖాదర్ బాషా, రొటేరియన్స్ వంకదారి నరసింహా రావు, గుర్రం రామకృష్ణ,తిరుమల బాల సూర్యారావు, కొవ్వూరు రవికుమార్ రెడ్డి,కే మల్లికార్జున, వి రవికుమార్,వెంకటేశ్వర ప్రసాద్,మిడ్ టౌన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు ఉట్టి తిరుపతయ్య, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ప్రొద్దుటూరు ఆన్ సిస్టర్స్ సిబిఐటి రోటరాక్ట్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ టీవీఎన్ ప్రసాద్ రెడ్డి, సభ్యులు విష్ణు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పేకాట రాయళ్లు అరెస్ట్...

10 మంది,ఒక మహిళాపై కేసు నమోదు

ముద్దనూరు, మే 16 ప్రభాతవార్త:

మండల పరిధిలోని సోంపల్లి గ్రామం సమీపంలోని ఓ చిన్న తోటలో శనివారం లోపల బయట (జూదం) ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారంతో సీఐ నగేష్ బాబు తోటి సిబ్బంది జూదం ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి, ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మహిళ, మరో తొమ్మిది మందిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జూదరుల వద్ద నుంచి 52 పేక ముక్కలు 33,800 నగదు స్వాధీన పరుచుకున్నట్లు పేర్కొన్నారు. జూదం ఆడుతూ ఒక మహిళ పట్టుబడడం మండల ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది. జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు చేపడుతుందని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు.

డెంగ్యూ వ్యాధిపై సూచనలు

ఒంటిమిట్ట మే 16. ప్రభాతవార్త

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్టలో మెడికల్ ఆఫీసర్ భావన, అరుణ జ్యోతి, సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది శనివారం డెంగ్యూ వ్యాధిపై మండల వాసులకు ఆరోగ్య విషయాలపై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ముందుగా వైద్యాధికారులు ప్రభుత్వ వైద్యశాల నుంచి శ్రీ కోదండ రామాలయం సర్కిల్ వరకు ర్యాలీగా రావడం జరిగింది. అనంతరం వైద్యాధికారులు డెంగ్యూ వ్యాధి గురించి ప్రసంగిస్తూ ఆరోగ్యమైన జీవితం గడపాలంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్య చిట్కాలు పాటించాలన్నారు. డెంగ్యూ వ్యాధి ప్రాణాంతకమైనదని దాని బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకున్నట్లయితే వ్యాధులను జయించవచ్చన్నారు. శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలన్నారు. ఇండ్ల వద్ద మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని మురికి కుంటల వద్ద కాలువల వద్ద ఎప్పటికప్పుడు క్రిమిసంహారక మందులు ఉపయోగించాలన్నారు. రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలన్నారు. ఆరోగ్యంగా ఉండడమే విలువైన సంపదని ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. డెంగ్యూ వ్యాధికి కారణమయ్యే దోమ మంచినీటిలో ఉంటుందని గుడ్లు పెడుతుందని కనుక వారానికి ఒకసారి నిల్వ ఉన్నటువంటి మంచినీటిని పారబ్రోలి శుభ్రం చేసి మంచినీటిని నిల్వ ఉంచుకోవాలన్నారు. క్రిమిసంహారక మందులను ఉపయోగించాలన్నారు. అనంతరం గ్రామస్తులచే ర్యాలీ, డెంగ్యూ నివారణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ వెంకటసుబ్బమ్మ, సూపర్వైజర్ సుజాత, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

శనీశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

సిద్ధవటం, మే 16 ప్రభాతవార్త

కడప చెన్నై జాతీయ రహదారి కను మ లో పల్లె సమీపాన వెలసిన శ్రీశ్రీశ్రీ మందగిరి శనీశ్వరుని ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి కను మ లోపలి గ్రామ సమీపాన వెలసిన శ్రీ శ్రీ శ్రీ మందగిరి శనీశ్వర స్వామి ఆలయానికి శనీశ్వర స్వామి జయంతి, అమావాస్య కావడంతో భక్తులు కడప, ప్రొద్దుటూరు, కమలాపురం రాజంపేట, బద్వేలు, సిద్ధవటం మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధవటం సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ శనీశ్వరుని స్వామి జయంతి వేడుకలు సందర్భంగా మూల విరాట్ విగ్రహానికి తైలాభిషేకం, వంటి విశేషమైన పూజలు నిర్వహించామని భక్తులు తమ శని గ్రహ దోష నివారణ కొరకై పూజలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పూర్వ విద్యార్థులు చేయూత

కడప కార్పొరేషన్ మే 16 ప్రభాతవార్త:

గ్రామీణ విద్యార్థులు చదువులో మరింత రాణించాలన్న ఉద్దేశంతో 1987, 88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు చేయూత అందించడం గొప్ప విషయమని ఎగువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అన్నారు. 10వ తరగతిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు టెలికం ఇంజనీర్ కంభం నారాయణరెడ్డి రూ. 10 వేలు, ఉపాధ్యాయులు కందులవెంకటసుబ్బారెడ్డి రూ. 2500, పి.సుబ్బలక్షమ్మ రూ.2500 వితరణ చేశారు. ప్రథమ ర్యాంక్ రూ.5 వేలు, ద్వితీయ ర్యాంక్ రూ.4 వేలు, తృతీయ ర్యాంక్ రూ.3 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటసుబ్బయ్య, ఎన్.బాలరాజారెడ్డి, బి. ధనుంజయరెడ్డి, సి.అయ్యావారురెడ్డి, ఎం.దస్తగిరి, ఎస్.రాజమోహనరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహనతోనే డెంగ్యూ నివారణ సాధ్యం

మున్సిపల్ కమిషనర్ లక్ష్మీనారాయణ

రాజంపేట, మే 16 ప్రభాతవార్త

ప్రజలు అవగాహనతోనే డెంగు వ్యాధిని నివారించవచ్చని రాజంపేట మున్సిపల్ కమిషనర్ ఎస్. లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం రాజంపేట మున్సిపల్ కార్యాలయం నుంచి డెంగ్యూ డే సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రాజంపేట మున్సిపల్ కమిషనర్ ఎస్. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వైద్య శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని డెంగ్యూ జ్వరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వికాస్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ సౌజన్య, డాక్టర్ మహేష్, మలేరియా యూనిట్ ఆఫీసర్ శ్రీ స్వామిదాసు మరియు వైద్య సిబ్బంది డెంగ్యూ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎలాంటి లక్షణాలు ఉంటాయి, దానిని ఎలా నివారించుకోవాలి అనే విషయాలపై క్లుప్తంగా వివరించారు.డెంగ్యూ నివారణకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు పెరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని తెలియజేశారు. ఆరోగ్యం పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, డెంగ్యూ నివారణ చర్యల్లో ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వికాస్, డాక్టర్ మహేష్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో మునిసిపల్ శానిటరీ అసిస్టెంట్స్, సానిటరీ సిబ్బంది ద్వారా మునిసిపల్ ఆఫీస్ నుండి ర్యాలీ సమావేశము నిర్వహించడం జరిగింది. డాక్టర్ వికాస్ మాట్లాడుతూ వర్షా కాలం సందర్భంగా నీరు నిలువ లేకుండా ప్రతి శుక్రవారం డ్రైడే డ్రైడే కార్యక్రమం పాటించాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రము గా ఉంచుకోవాలన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ అధికారి ఎస్. ఎస్. దాస్, ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్ రాజు, హెల్త్ సూపెర్వైసోర్ చెన్నమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ శరత్,సుబ్బయ్య, ఖాదర్ వల్లి, రాజు, శివరామ్ , శానిటరీ అసిస్టెంట్స్, సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ డెంగ్యూ దినోత్సవం దోమల నివారణ మన బాధ్యత

సుండుపల్లె, మే 16, ప్రభాతవార్త:

రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెస్తపల్లి నందు ప్రపంచ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ర్యాలీ మరియు అవగాహనా డాక్టర్ శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ డెంగీ వ్యాధి ఏడీస్ ఈజిప్ట్ ఆడ దోమ కాటువలన వస్తుందనియు,ఈ దోమ మంచి నీటి లో పెరుగు తుందనియు, ముఖ్యంగా కూలర్, పాత టయర్లు, వాడిన టెంకాయ చిప్పలలో వాటర్ ట్యాంక్స్ నందు ఇవి పెరుగు తాయనియు,డెంగ్యూ జ్వరం వచ్చిన వారిలో అధిక జ్వరం తీవ్ర తలనొప్పి, కళ్ళలో నొప్పి, వికారం ఉంటాయనియు, ఈ దోమలు పగలు కూడతాయని కావున ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలియజేసారు. ప్రతి శుక్రవారం నీటి పాత్రలు శుభ్ర పరచి నీటి తో నింపు కోవాలని నీటి పాత్రలపై మూతలు పెట్టు కోవాలని ప్రతి ఒక్కరు ఒక్కరు దోమతెరాలు వాడాలని అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏంపిహెచ్ఇఒ వీర నారాయణ, సూపెర్వైసర్ పార్వతమ్మ, హెల్త్‌అసిస్టెంట్ గంగాధర్, సిహెచ్ఒలు, ఎఎన్ఏంలు ఆశాలు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన పూజా కార్యక్రమం

గోపవరం. మే 16. ప్రభాతవార్త.

గోపవరం మండలం వల్లేరువారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు వైశాఖ మాసం ప్రారంభంతో చివరి శనివారం అమావాస్య, శని జయంతి, భరణి నక్షత్రం సందర్భంగా స్వామి వారికి తైలాభిషేకం నిర్వహించారు, తదుపరి వచ్చిన భక్తులకు స్వామి, అమ్మ వార్లు నలుపు వస్త్రాలతో పలు రకాల పుష్పలతో అలాగే యమ దేవుడు,శనీశ్వరుడు స్వాములు కూడా దర్శనం ఇచ్చారు, స్వామి దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ వైశాఖ మాసంలో స్వామివారికి అంగరంగ వైభవంగా పలు రకాల విశేష పూజలు నిర్వహించామని,ముఖ్యంగా అమావాస్య రోజున శనివారం కావున స్వామివారికి విశేష పూజ కార్యక్రమం నిర్వహించి ఈ యొక్క వైశాఖ శనివార అమావాస్య చాలా అరుదుగా వస్తుందని ఇటువంటి రోజున స్వామివారిని దర్శించుకోవడం వలన పితృశాప దోషాలు తొలగిపోయి, ఏలినాటి శని దోషాలు కూడా తొలగిపోతాయని ఎంతో ప్రగాఢమైనటువంటి నమ్మకంగా పురాణ కాలం నుంచి భావిస్తున్నారు, తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు పిట్ట వేణు యాదవ్ మరియు పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతకు వేదిక వేసవి విజ్ఞాన శిబిరం

బద్వేలు అర్బన్ , మే 16, ప్రభాతవార్త

డ్రాయింగ్, క్రాఫ్ట్ వాటిపై శిక్షణ ఇస్తున్న మాస్టర్ క్రాంతి రత్న

బద్వేలు పట్టణ లైబ్రరీలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా చిన్నారుల్లో సృజనాత్మకత, పఠనాసక్తి, వ్యక్తిత్వ వికాసం పెంపొందించడమే లక్ష్యంగా గ్రంథాలయాధికారి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నారు. శిబిరంలో భాగంగా శనివారం డ్రాయింగ్ మాస్టర్ క్రాంతి రత్న విద్యార్థులకు ఆర్ట్స్, డ్రాయింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. అలాగే ప్రతిరోజూ హ్యాండ్‌రైటింగ్, కథలు చెప్పడం, పద్య పఠనం, వ్యాసరచన, పుస్తక పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక ఆటలు వంటి విభిన్న అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, శిక్షకులు విద్యార్థులకు ఆసక్తికరంగా బోధిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. ప్రతిరోజూ నిర్వహిస్తున్న పోటీ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ తమ ప్రతిభను చాటుతున్నారు. ముఖ్యంగా కథలు చెప్పడం, చిత్రలేఖనం, అందమైన చేతి రాత పోటీలకు మంచి స్పందన లభిస్తోంది. తల్లిదండ్రులు కూడా ఈ శిబిరాన్ని అభినందిస్తూ, వేసవి సెలవుల్లో పిల్లలకు మంచి మార్గదర్శక కార్యక్రమంగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.

పెట్రో ధరల పెంపునకు కాంగ్రెస్ నాయకులు నిరసన

మోటార్ సైకిళ్లను త్రాళ్లతో లాగిన తులసి రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి

వేంపల్లి: మే 16 ప్రభాతవార్త

పెట్రోలు,డీజిల్ ధరల పెంపునకు నిరసనగా శనివారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు మోటార్ బైకులకు తాళ్లు కట్టి లాగుతూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు మోటార్ బైకులు, కార్లలో ప్రయాణించే పరిస్థితి లేదని, ఎద్దుల బండ్ల మీద గాని, సైకిల్ల మీద గాని ప్రయాణించాల్సిన పరిస్థితి వచ్చిందని యెద్దేవా చేశారు. మోడీ ప్రభుత్వం కూతల,కోతల, వాతల ప్రభుత్వంగా తయారయిందని ధ్వజమేత్తారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర పెరిగింది కాబట్టి దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచాల్సి వచ్చిందని కేంద్ర ప్రభుత్వం చెప్పడంలో సహితుకత లేదన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో తగ్గినప్పుడు దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడం లేదు. అక్కడ పెంచినప్పుడు మాత్రం ఇక్కడ పెంచుతున్నారు. అక్కడ తగ్గినప్పుడు మాత్రము ఇక్కడ తగ్గించడం లేదు 2008లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర బారేల్ కు 147 డాలర్లుగా ఉండేది. అటువంటి పరిస్థితిలో కూడా దేశంలో లీటర్ పెట్రోల్ ధర 50 రూపాయలు,డీజిల్ ధర 34 రూపాయలుగా ఉండేది.ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ధర పెరిగినప్పటికీ ఇప్పుడు కూడా బారెల్ 105 డాలర్లు మాత్రమే ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో దేశంలో 113 రూపాయలకు లీటర్ పెట్రోల్, 101 రూపాయలకు డీజిల్ ధర పెంచడం న్యాయమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ అసమర్థతకు,దోపిడీ విధానానికి ఇది మచ్చుతునక అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ లోనే పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువ ఉండడం శోచనీయం. పెట్రోల్ ధర లీటర్ కు కర్ణాటకలో 106 రూపాయలు, తమిళనాడులో 104 రూపాయలు ఉండగా ఆంధ్రప్రదేశ్లో 113 రూపాయలు ఉండడం శోచనీయం. అదేవిధంగా లీటర్ డీజిల్ ధర కర్ణాటకలో 94 రూపాయలు, తమిళనాడులో 95 రూపాయలు ఉండగా ఆంధ్రప్రదేశ్లో 101 రూపాయలు ఉండడం గమనార్హం. దీనికి కారణం ఆంధ్రప్రదేశ్లో పెట్రోల్,డీజిల్ మీద వ్యాట్ శాతం ఎక్కువగా ఉండడం. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు,డీజిల్ ధరలు తగ్గించాలి. లేదా కేంద్ర ఇంధన శాఖ మంత్రి గాని, ప్రధానమంత్రి గాని రాజీనామా చేయాలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్రోలు డీజిల్ మీద వ్యాట్ శాతం తగ్గించాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్రోలు డీజిల్ మీద అదనపు వ్యాట్ శాతాన్ని ఉపసంహరించుకోవాలి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ మీద రోడ్ డెవలప్మెంట్ శాతాన్ని ఉపసంహరించుకోవాలి.నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోపి రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, తిరుమల శెట్టి వేమయ్య, పసుపులేటి బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఊరట లభించింది. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు కష్టకాలంలో తమకు ఆర్థికంగా అండగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కు, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలని లబ్ధిదారులు ఆకాంక్షించారు.

ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఆర్టీసీ సిబ్బందికే కేటాయించాలి

ప్రొద్దుటూరు మే 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎలక్ట్రికల్ బస్సులు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్న నేపథ్యంలో వాటి నిర్వహణ ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందికి కేటాయించాలని ఏపీ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు శనివారం స్థానిక ఆర్టిసి డిపో ఎదురుగా అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సులను యాజమాన్యం కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందిచే నిర్వహించాలని, ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో డిపోలను మూసివేసే విధానం విరమించుకోవాలని, జీవో నెంబర్ 88 ని రద్దు చేయాలని నీకు కోరారు అలాగే రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం విజయవంతం కావాలంటే కొత్త బస్సులు మరియు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు 1/2019 సర్కులర్ డిపో లెవెల్లో కచ్చితంగా అమలు చేయాలని, మెకానిక్ మరియు ఆర్టిజన్లకు 12 సంవత్సరాలు ఏ ఏ ఎస్ ఇబ్బందులను తొలగించి న్యాయం చేయాలని కోరారు. డిఏలు మరియు వాటి అరియర్స్ అలాగే అయ్య లేదా పిఆర్సిని ప్రకటించాలని, గ్యారేజ్ సిబ్బందికి కొత్త పరికరాలను అందజేసి బ్రేక్డౌన్ లేకుండా చేయాలని మరియు అనేక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు డ్రైవర్లు కండక్టర్లు మరియు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించాలి

బద్వేలు, మే 16, ప్రభాతవార్త

సృజనాత్మక ఆలోచనలతో చెత్తను సంపదగా మార్చి గ్రీన్ ఎంట్రప్రెన్యూర్లగా ఎదగాలని బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వెంకట సుబ్బారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎస్ఏఎస్ఏ నోడల్ ఆఫీసర్ సి.హెచ్. ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మనం వినియోగించే వస్తువుల వల్ల ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సరైన విధంగా పునర్వినియోగం చేస్తే వాటి ద్వారా కొత్త వస్తువులను తయారు చేసి వ్యాపార అవకాశాలు సృష్టించవచ్చన్నారు. ప్రకృతిని పరిరక్షిస్తూ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలను సృష్టించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. నోడల్ ఆఫీసర్ సి.హెచ్. ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం అత్యంత అవసరమన్నారు. వ్యర్థాలను పునరుత్పత్తి చేసి ఉపయోగకరమైన వస్తువుల తయారీపై విద్యార్థులు దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.